సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి...
www.suryaa.com
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 18 జనవరి 2025
పేజీలు 8

## 18, 19 తేదీల్లో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన

● కట్టుదిట్టంగా భద్రతా ఏర్పాట్లు ● బందోబస్తు ఏర్పాట్లపై సీపీ సమీక్ష 2



# 2లక్షల గృహాలకు సూర్యఘర్ వెలుగుల లక్ష్యం

- వారంలోపు లక్ష్యాలను పూర్తి చేయండి....
- సూర్యఘర్ కనెక్షన్లలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం...
- లక్ష్య సాధనలో పొదుపు సంఘాల మహిళల భాగస్వామ్యం కీలకం
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 17, మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతి ఇంటా సూర్యఘర్ వెలుగులను నింపాలని ఉద్దేశంతో రెండు లక్షలా సోలార్ విద్యుత్ కనెక్షన్లు అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను వారంరోజులలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకం ద్వారా సౌర విద్యుత్ కనెక్షన్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ కలెక్టరేట్‌లోని ఆయన కార్యాలయం నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ మాట్లాడుతూ సూర్యఘర్ పథకం ద్వారా జిల్లాలో రెండు లక్షల గృహాలకు సౌర విద్యుత్ కనెక్షన్లు అందించాలనే లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటి వరకు 45 వేల మంది సౌర విద్యుత్ కనెక్షన్ కొరకు పేర్లను నమోదు చేసుకోవడం మిగతా 2లో



సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాధనపై

## ప్రత్యేక దృష్టి పెట్టండి

అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేయండి

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 17, మేజర్ న్యూస్ :** స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు కృష్టి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాల సాధనకు చేపట్టిన చర్యలపై శుక్రవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ వ్యవసాయ, మిగతా 2లో...



4

## ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌ని

## విజయవంతం చేయండి

స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ ద్వారా పరిసరాల పరిశుభ్రత

పచ్చదనం - పరిశుభ్రత జిల్లాగా తీర్చిదిద్దుదాం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, జనవరి 17, మేజర్ న్యూస్ :** ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం ద్వారా జిల్లాను పచ్చదనం- పరిశుభ్రతలో అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ కోరారు. జిల్లాలో స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమం అమలు పై జిల్లా కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం సంబంధిత అధికారులతో కలెక్టరేట్ నుండి వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ సూచనల మేరకు ప్రతి నెలా ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌గా పాటించాలని నిర్ణయించిన్నట్లు తెలిపారు. థీమ్‌జి జనవరి, 2025 “కొత్త సంవత్సరం-క్లీన్ స్టార్ట్” ప్రారంభించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా “దైవభక్తి పక్కన పరిశుభ్రత” నినాదంతో ప్రతి ఒక్కరిని పరిసరాల పరిశుభ్రతలో భాగస్వాములు చేసి - మిగతా 2లో...



పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంకు

## ధరఖాస్తుల ఆహ్వానం

యువతలో నైపుణ్యాభివృద్ధికి.. పీఎం ఇంటర్న్ షిప్ పథకం.....

కృష్ణాజిల్లా కలెక్టర్ డి.కె. బాలాజి

**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ప్రధాన మంత్రి ఇంటర్న్ షిప్ ద్వారా రాబోయే 5 సంవత్సరాల్లో దేశంలోని టాప్ 500 కంపెనీలలో కోటి మంది యువతకు ఇంటర్న్ షిప్ అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా పీఎం ఇంటర్న్ షిప్ స్కీమ్ ప్రారంభమైందని జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ, తెలియజేశారు. దేశవ్యాప్తంగా యువతకు ఉపాధి అవకాశాలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. విద్యార్థుల్లో నైపుణ్య పరమైన శిక్షణతో కూడిన విద్యను 12 నెలలు పారిశ్రామిక అనుభవం అందించాలని సంకల్పించింది. 20 కంటే ఎక్కువ రంగాలలో యువతకు ఇంటర్న్ షిప్ అవకాశాలు ఉన్నాయి. ఇంటర్న్ షిప్ చేయాలనుకునే వారికి దేశవ్యాప్తంగా అవకాశాలు ఉంటాయి.

**విద్యార్హతల విషయానికొస్తే..**

ఇంటర్న్ షిప్ స్కీమ్కు అర్హత సాధించడానికి, దరఖాస్తుదారులు తమ ఉన్నత పాఠశాల విద్యను పూర్తి చేసి ఉండాలి. ఐ టి ఐ నుండి సర్టిఫికేట్, పాలిటెక్నిక్ ఇన్స్టిట్యూట్ నుండి డిప్లొమా లేదా బిఎ, బిఎస్సి, బికాం, బిసిఎ, బిబిఎ, బిఫార్మ్ వంటి డిగ్రీని కలిగి ఉండాలి. ఆన్లైన్ లేదా దూరవిద్య ప్రోగ్రామ్లలో నమోదు చేసుకున్న విద్యార్థులు కూడా దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు. భారత ప్రభుత్వం ద్వారా ప్రధాన మంత్రి మిగతా 2లో...

(మొదటిపేజీ తరువాయి)

## 2లక్షల గృహాలకు సూర్యఘర్ వెలుగుల లక్ష్యం



జరిగిందన్నారు. ఇందులో 35 వేలు గ్రామీణ ప్రాంతంలో, 10 వేలు పట్టణ ప్రాంతంలో ఉన్నాయన్నారు. పట్టణ ప్రాంతాలలో రిజిస్ట్రేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేసేలా మున్సిపల్ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం అధిక రాయితినిచ్చి తక్కువ పెట్టుబడితో ఉచితంగా సౌర విద్యుత్‌ను పొందవచ్చునన్నా విషయాన్ని ప్రజలకు వివరించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలన్నారు. రూ. 2 లక్షల విలువైన 3 కేడబ్ల్యూ సోలార్ ప్యానెల్ కొరకు ఓసీ, బీసీ వర్గాలకు చెందిన స్వయం సహాయక బృందాలు రూ. 78 వేల రాయితీతో ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. రూ. 20 వేలు లబ్ధిదారు వాటాపోను మిగిలిన మొత్తాన్ని తక్కువ వడ్డీతో బ్యాంకులు రుణంగా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల వారికీ పూర్తి రాయితీతో సౌర విద్యుత్ కనెక్షన్స్ పొందే అవకాశం ఉందన్నారు. లక్ష్య సాధనలో స్వయం సహాయక సంఘాల మహిళలు, ప్రభుత్వ ఉద్యోగులు భాగస్వామ్యం కీలకమన్నారు. వారంరోజులలోపు లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని అధికార యంత్రాంగం పరంగా అన్ని విధాలా సహాయసహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సొంత ఇల్లు ఉండి, కరెంట్ కనెక్షన్ ఉన్నవారెవరైనా www.pmsuryaghar.gov.in ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేయించుకోవచ్చని.. సమీప సచివాలయం లేదా విద్యుత్ కార్యాలయం వంటివాటిని సంప్రదించి కూడా వారి సహాయంతో రిజిస్ట్రేషన్ చేసుకొనేలా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్‌డీఏ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. శ్రీనివాసరావు, జిల్లా విద్యుత్ శాఖ ఎస్‌ఈ ఎ.మురళీమోహన్, జిల్లాకు మున్సిపల్ కమిషనర్లు, మున్సిపల్ విద్యుత్ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## 18, 19 తేదీల్లో కేంద్ర మంత్రి అమిత్ షా పర్యటన



**విజయవాడ క్రైం, మేజర్ న్యూస్ :** ఈ నెల 18,19 తేదీల్లో కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా పర్యటన సందర్భంగా ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పటిష్టమైన భద్రత చర్యల చేపట్టారు. ఈ నేపథ్యంలో శుక్రవారం నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు ఇతర పోలీసు అధికారులు, ఇతర అన్ని శాఖల అధికారులతో కలిసి హోటల్ నోవాటెల్‌లో భద్రతా ఏర్పాట్లపై సమీక్షా సమావేశం నిర్వహించండం జరిగింది. ఈ సందర్భంగా నగర పోలీస్ కమీషనర్ సిబ్బందితో మాట్లాడుతూ... కేంద్ర హోం శాఖా మంత్రి అమిత్ షా రెండు రోజుల పర్యటన నేపథ్యంలో 18 వ తేదీన గన్నవరం విమానాశ్రయంలో దిగి అక్కడ నుండి రోడ్డు మార్గం గుండా విజయవాడ మీదుగా తాడేపల్లి ముఖ్యమంత్రి నివాసం చేరుకుంటారు. అనంతరం నోవాటెల్ కు వచ్చి రాత్రి బస తరువాత మరుసటి రోజు 19.01.2025 తేదీన ఉదయం హోటల్ నోవాటెల్ నుండి కృష్ణ జిల్లా లోని ఎన్.డి.ఆర్.ఎఫ్. వారి నిదం క్యాంపస్ ప్రారంభోత్సవానికి హాజరువుతారు. ఈ నేపథ్యంలో గూడవల్లి నుండి ప్రకాశం బ్యారేజ్ వరకు సుమారు 16 కిలోమీటర్ల మేర రూట్, ప్రకాశం బ్యారేజ్ నుండి హోటల్ నోవాటేల్ వరకు రూట్ బందోబస్త్ నిర్వహించాల్సి ఉంటుంది. కావున రూట్ ప్రదేశాలలో, నోవాటేల్, నోవాటెల్ పరిసర ప్రాంతాలలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని, అన్ని శాఖల సమన్వయంతో బందోబస్త్ నిర్వహించాలని, అదేవిధంగా అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అప్రమత్తంగా పటిష్టమైన బందోబస్త్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించడం జరిగింది. అదేవిధంగా ఇతర ప్రయాణికులకు వారి ప్రయాణంలో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన ఇతర మార్గాలను నిర్దేశిస్తూ చెప్పవలెనని ఎక్కడైనా వాహనాల రద్దీ ఏర్పడకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమీషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబుతోపాటు, డి.సి.పి.లు గౌతమీ షాలి, ఎ.బి.టి.ఎస్.ఉదయరాణి, కృష్ణమూర్తి నాయుడు, ఎస్.వి.డి.ప్రసాద్, సబ్ కలెక్టర్ చైతన్య, ఏ.డి.సి.పి.లు ఎం.రాజారావు, ఎ.వి.ఎల్. ప్రసన్న కుమార్, రెవెన్యూ, మునిసిపల్, ఫైర్, హెల్త్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఇతర శాఖల అధికారులు ఏ.సి.పి.లు, ఇన్స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# సుస్థిరాభివృద్ధికి నిర్థేశించిన లక్ష్యాల సాధనపై ప్రత్యేక దృష్టి పెట్టండి



(మొదటిపేజీ తరువాయి)

ఉద్యాన, పశుసంవర్ధక, డ్వామా, కో - ఆపరేటివ్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అగ్రగామిగా నిలిపేందుకు దిశ నిర్ధేశం చేయడం జరిగిందన్నారు. సుస్థిరాభివృద్ధికి నిర్ధేశించిన లక్ష్యాలను సాధించడంపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజలకు జిల్లాను అన్ని రంగాలలో అగ్రగామిగా నిపేందుకు అధికారులు మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశానికి వెన్నెముకైన రైతాంగం అభివృద్ధి చెందితే మిగిలిన రంగాలు మరింత అభివృద్ధి చేందే అవకాశం ఉంటుందన్నారు. ప్రకృతి వ్యవసాయం పై రైతులలో మరింత అవగాహన కల్పించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబాడులు సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువులు పురుగుమందులు వాడకం తగ్గించి పచ్చిరెట్ట ఎరువులు వాడేలా చర్యలు తీసుకోవాలన్నారు. తద్వారా భూ సారం పెరుగుతుందన్నారు. రైతుల కోసం నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయ అనుబంధ రంగాలకు చెందిన అధికారులు సిబ్బంది బృందాలు క్షేత్రస్థాయిలో పర్యటించి రైతుల సందేహాలను నివృత్తి చేయడంలో వ్యవసాయంలో చేపట్టాల్సిన మెలుకువలను వివరించి ఆదాయ మార్గలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 131 ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాలు ఉండగా కేవలం 69 సంఘాలను మాత్రమే ఎరువులు పురుగు మందులను విక్రయిస్తున్నాయని మిగిలిన వాటిలో విక్రయాలు నిర్వహించి రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన వరి, మినుము, మొక్కజొన్న వంటి విత్తనాలు సిద్దంగా ఉంచాలన్నారు. మామిడి, జామ, నిమ్మ, సపోటా వంటి ఫలసాయపు పంటలను చేపట్టేలా రైతులను ప్రోత్సహించాలని, కాంట్రాక్ట్ ఫార్మింగ్ పద్దతి అమలు పై అవకాశాలను పరిశీలించాలన్నారు. పశు గనణ కార్యక్రమాన్ని పిబ్రవరి మాసంతరంలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామి పథకం కింద జిల్లాలో 475 మిని గోకులాల షెడ్ల నిర్మాణం చేపట్టాలనే లక్ష్యాం కాగా 523 నిర్మాణాలను చేపట్టి 335 నిర్మాణాలను పూర్తి చేయడం అభినందనీయమని రైతులు కోరిన చోట షెడ్ల నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. బ్రీడ్ ఇంప్రూమెంట్ ప్రోగ్రాం ద్వారా ఆడ దూడల సంతతిని పెంచే కార్యక్రమంపై మరింత ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామి పథకం ద్వారా పశుగ్రాసం పెంపకాన్ని చేపట్టి రైతులకు పశుగ్రాసాన్ని సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. సుస్థిరాభివృద్ధికి నిర్థేశించిన లక్ష్యాల సాదనలో అధికారుల సమిష్టి కృషి అవసరమని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి.యం.ఎఫ్ విజయకుమారి, జిల్లా ఉద్యాన శాఖ అధికారి బాలాజీ కుమార్, జిల్లా పశుసంవర్థక శాఖ అధికారి దివాకర్ బాబు జిల్లా మార్క్ ఫెడ్ అధికారి కె. నాగమల్లిక, జిల్లా మార్కెటింగ్ అధికారి మంగమ్మ జిల్లా కో-ఆపరేటివ్ ఆఫీసర్ శ్రీనివాసరెడ్డి, మత్స్య శాఖ అధికారి చక్రాణి తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్‌ని విజయవంతం చేయండి





(మొదటిపేజీ తరువాయి)

బహిరంగంగా చెత్తవేసే అలవాటును అరికట్టడంతో పాటు మాస్ క్లీనింగ్ డ్రైవ్‌ల ద్వారా చెత్త, ముల్లపొదల వంటివి తొలగింపు, పరిశాలను శుభ్రపరచడం శిధిలాల తొలగింపు, బహిరంగ ప్రదేశాలు, బస్టాప్‌లు, మొదలైన వాటిలో మూసుకుపోయిన కాలువలను డ్రైయిన్‌లలో పూడిక తీయడం కమ్యూనిటీ, పబ్లిక్ టాయిలెట్లను శానిట్కైజ్ చేయండి వంటి చర్యలు తీసుకోవాలన్నారు. పరిసరాల పరిశుభ్రతను పాటిస్తానని ప్రతిజ్ఞ తీసుకుని ప్రజలలో అవగాహన కల్పించాలన్నారు. స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాలు ఎప్పటికప్పుడు సోషల్ మీడియా, ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయాలన్నారు. జిల్లాలో స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ దివస్‌లో భాగంగా గ్రామ, మండల పంచాయతీ స్థాయి అధికారులు తొలగించిన చెత్త రవాణాకు వాహనాలు అవసరమైన యంత్రాలు దాతల సహకారంతో సమకూర్చుకునేలా కృషి చేయాలన్నారు. అవసరమైతే మండలంలోని ఇతర గ్రామ పంచాయితీలకు చెందిన పారిశుధ్య సిబ్బందిని చెత్త కుప్పల తొలగింపు కోసం వినియోగించుకోవాలన్నారు. మిశ్రమ వ్యర్థాలు కలిగిన చెత్త నుండి ఆ ప్రదేశంలో తడి పొడి చెత్తను వేరు చేసి పెద్దమొత్తంలో కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుధ్య పని ప్రారంభించే ముందు, పని సమయంలోను చెత్తను తొలగించిన అనంతరం 8 కోణాల నుండి ఫోటోలు తీసి జిల్లా అధికారులకు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ కార్యాలయాలు ప్రాంగణాలలో నిర్వహించి పచ్చదనం పరిశుభ్రతలో అధిక ప్రాధాన్యతనిచ్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. వీడియోకాన్ఫరెన్స్‌లో డిఆర్‌వో ఎం.లక్ష్మి నరసింహ, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డిపివో లావణ్య, డియంఅండ్ హెచ్‌వో యం. సుహాసిని, డ్వామా పిడి ఎ. రాము, డిఎస్‌వో పాపరావు, ఇండ్రస్ట్రీస్ జనరల్ మేనేజర్ సాంబశివరావు, జిల్లాకు చెందిన మున్సిపల్ కమీషనర్లు, మండల అభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

# పీఎం ఇంటర్న్ షిప్ ప్రోగ్రాంకు ధరఖాస్తుల ఆహ్వానం

(మొదటిపేజీ తరువాయి)

జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన కింద చేరే ప్రతీ ఒక్కరికీ బీమా కవరేజీ అందిస్తుంది. అర్హత, ఆసక్తిగల అభ్యర్థులు ఈ క్రింది లింక్‌లో నమోదు చేసుకోవాలి అని కోరారు. https://pmintern-ship.mca.gov.in వెబ్సైట్ ద్వారా ఈ ఇంటర్న్ షిప్ కోసం ఆధార్, బయోడేటాతో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని, ఎంపికైన వారికి 12 నెలలపాటు రూ.5 వేల చొప్పున అందిస్తారని, ఏకకాల గ్రాంటు కింద రూ.6 వేలు కూడా ఇస్తారు అని, ఇంటర్న్ షిప్ జనవరి 10వ తేదీన ప్రారంభమైందని, జనవరి 21వ తేది ఆఖరు తేది అని తెలిపారు. 21-24 ఏళ్ల మధ్య వయసున్న అభ్యర్థులే ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు అర్హులు అని, కావున కృష్ణా జిల్లా యువత ఈ సదవకాశాన్ని అందిపుచ్చుకోవాలని డిస్ట్రిక్ట్ కలెక్టర్ డీకే బాలాజి ఒక ప్రకటనలో




తెలిపారు.మరిన్ని వివరాల కొరకు 99895 19495, 89190 23266 నంబర్లను సంప్రదించగలరు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి.నరేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# రక్తహీనత, మతాశిశు మరణాల నివారణపై ప్రత్యేక దృష్టిపెట్టండి



## ప్రభుత్వ ఆసుపత్రులు అంగన్‌వాడీ కేంద్రాలలో పచ్చదనం పరిశుభ్రతను పాటించాలి..

### జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ

**విజయవాడ మేజర్ న్యూస్ :** వైద్య ఆరోగ్య శాఖ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంలో మహిళలు బాలికలలో రక్తహీనత నివారణ, మతాశిశు మరణాల కట్టడికి కృషి చేయడంతో పాటు సంపూర్ణ ఆరోగ్యం పచ్చదనం పరిశుభ్రత కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనపై శుక్రవారం జిల్లా కలెక్టర్ లక్ష్మీశ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి ఒక్కరికి సంపూర్ణ ఆరోగ్యం అందించాలని ముఖ్యంగా బాలికలు మహిళలలో రక్తహీనతను నివారించడం మాతా శిశు మరణాలను పూర్తిగా అరికట్టడంపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. క్షేత్ర స్థాయిలో ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి 10 నుండి 19 సంవత్సరాల వయస్సులోపు కలిగిన బాలికలు, 15 నుండి 49 సంవత్సరాలలోపు వయస్సు కలిగిన మహిళలకు ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించి రక్తహీనతను గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రక్తహీనత కలిగిన వారికి అవసరమైన ఐరన్ టాబ్లెట్స్, ఇంజక్షన్లను, పౌష్టికాహారం అందించి రక్తహీనతను నివారించేందుకు వైద్య మహిళా శిశు సంక్షేమ అధికారులు సంయుక్తంగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణీ స్త్రీలను గుర్తించి వారికి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలను నిర్వహించి అవసరమైన మందులను పంపిణీ చేయాలని సాధ్యమైనంతమేరకు ప్రభుత్వ ఆసుపతిలో ప్రసవం జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. వైద్య ఆరోగ్య సిబ్బంది తరచు గర్భిణీల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం తీసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. మాతా, శిశు సంరక్షణకు ప్రభుత్వం అమలుచేస్తున్న వివిధ పథకాలు, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకునేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపకుండా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణీల ఆరోగ్యం వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా (హైరిస్క్) ఉన్నవారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో నిర్వహిస్తున్న స్వచ్ఛఆంధ్ర - స్వచ్ఛ్ దివస్ కార్యక్రమాన్ని అమలు చేయడంలో వైద్య ఆరోగ్య మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రతి మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించి ఆసుపత్రులు ప్రాంగణాలను పరిశుభ్ర పరిచి ఆహ్లాదకరమైన వాతావారణాన్ని కల్పించేలా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశుభ్ర పరిచి పౌష్టికాహారానికి సంబంధించిన ఆకుకూరలు, కూరగాయల మొక్కలను పెంచాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సంబంధిత అధికారులకు సూచించారు. సమావేశంలో డియంహెచ్‌వో యం. సుహాసిని, డిసిహెచ్ఎస్ డిసికె నాయక్, ఎన్‌టిఆర్ ఆరోగ్య ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ జె. సుమన్, మహిళా శిశు సంక్షేమ శాఖ సిడిపివోలు జి. మంగమ్మ, కె. నాగమణి, లక్ష్మీ బార్గవి, భాగ్యరేణుక, సత్యవతి, పుష్పవతి, నోడల్ ఆఫీసర్ సాయి గీత, ప్రోగ్రాం ఆఫీసర్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న: ఎమ్మెల్యే రాము



గుడివాడ, మేజర్ న్యూస్: కోదండ రామ స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కోరారు. పురపాలక సంఘం పాత కార్యాలయం వద్ద వేంచేసిన శ్రీ కోదండ రామాలయంలో 80 వ వార్షికోత్సవ ధనుర్మాస ఉత్సవాలు వైభవంగా ముగియడంతో శాంతి నిమిత్తం అన్న సమారాధన కార్యక్రమాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అన్ని దానాల్లోకెల్లా అన్నదానమే మిన్న అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత 80 ఏళ్లుగా శ్రీ కోదండ రామాలయంలో వైభవంగా నిర్వహిస్తున్న ధనుర్మాస ఉత్సవాల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు డొక్కు రాంబాబు, మునిసిపల్ మాజీ చైర్మన్ లంక దాసరి ప్రసాదరావు, టిడిపి నాయకులు కడియాల గణేష్, చేకూరు జగన్మోహన్రావు, సయ్యద్ గఫార్, చంటి, దేవస్థానం కమిటీ సభ్యులు ద్వారపు రెడ్డి వెంకన్న, మెరుగుమాల రామకృష్ణ, రాయపు రెడ్డి రాజేంద్రప్రసాద్, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## అనాధ వృద్ధులకు పండ్లు పంపిణీ



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు షేక్ నబీఘోరి ఆధ్వర్యంలో స్థానిక సీయోను వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులకు శుక్రవారం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షులు దిడ్ల కిరణుమార్, ప్రధాన కార్యదర్శి పసుమర్తి జాకబ్, కార్యనిర్వాహక అధ్యక్షులు చావలి రూబెన్బాబు, జిల్లా అధ్యక్షుడు మట్టా ప్రశాంతక్కుమార్లు పాల్గొన్నారు. వృద్ధాశ్రమంలో అనాధ వృద్ధులను సొంత కుటుంబం కంటే ఎక్కువ బాధ్యతతో దైవిక, మానవతా ధృక్పధంతో ఆశ్రయం కల్పించి పౌష్టికాహారాన్ని అందిస్తున్న ఆశ్రమ నిర్వాహకులు శీలం భాస్కరరావును కౌన్సిల్ ప్రతినిధులు అభినందించారు. కౌన్సిల్ రాష్ట్ర చైర్మన్ కొడాలి భక్తపాల్ సారధ్యంలో హక్కుల పరిరక్షణకై కృషిచేస్తున్నట్లు తెలిపారు.



## చల్లపల్లి మండలంలో పెన్షన్ల తనిఖీ

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం చల్లపల్లి మండలంలో శుక్రవారం పెన్షన్ల తనిఖీ జరిగింది. తొలివిడత తనిఖీలో భాగంగా దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థుల పెన్షన్లను వైద్యఅధికారులు తనిఖీ చేశారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులుగా, మంచానికే పరిమితమైన వీరు రూ.10వేలు, రూ.15వేల చొప్పున ఫించన్ పొందుతున్నారు. చల్లపల్లి మండలంలోని గ్రామాల్లో 40 మంది పెన్షన్ దారులుండగా, మండల కేంద్రమైన చల్లపల్లిలో 12 మంది పెన్షన్దారులున్నారు. చల్లపల్లి ఎంపీడీవో డాక్టర్ ఎ.వి.రమణ పర్యవేక్షణలో రెండు బృందాలుగా అధికారులు తనిఖీలు చేపట్టారు. పించన్ దారుల ఇళ్లకు వెళ్లి వారి వ్యాధిగ్రస్థత, వికలాంగతను పరిశీలించి సంబంధిత ధృవీకరణ పత్రాలు పరిశీలించి ప్రత్యేక యాప్లో వారి ఫొటోను తీసుకున్నారు. డాక్టర్ ఎం.రవి, డాక్టర్ కె. సురేఖ, డాక్టర్ కెవి. పద్మావతిలు ఒక బృందంగా, డాక్టర్ సిహెచ్.శ్రీకాంత్, డాక్టర్ బిపి. పూర్ణిమ, డాక్టర్ విజయరావులు మరో బృందంగా తనిఖీలు చేపట్టారు. చల్లపల్లి కార్యదర్శి పివి.మాధవేంద్రరావు, ఆయా గ్రామాల కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

## స్వచ్ఛత దివస్‌లో అందరూ పాల్గొనండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవనీయులైన నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛత దివస్ నిర్వహించి నగరాన్ని మరింత స్వచ్ఛత వైపు అడుగులు వేయాలనే శుభసంకల్పంతో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మీష సూచనల మేరకు విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి చంద్రశేఖర్ శనివారం ఉదయం 9 గంటలకు ధర్నా చౌక్ లో గల స్వచ్ఛత దివస్ సందర్భంగా నగరానికి మరింత పరిశుభ్ర ప్రాప్తి క్రమంలో నగర పౌరులను పిలుపునిచ్చారు. ప్రతి సచివాలయం పరిధిలో కూడా స్వచతా దివస్ ను నిర్వహించి ప్రతివార్డు, ప్రతి సచివాలయంను మరింత పరిశుభ్రంగా ఉంచాలని అందులో అందరూ స్వచ్ఛందంగా పాల్గొని నగరాన్ని మరింత పరిశుభ్రంగా ఉంచాలని కోరారు.




## ఫిబ్రవరి 17 నుంచి తిరుపతిలో అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పో

**విజయవాడ మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ దేవాలయాల సదస్సు, ఎక్స్‌పో (ఐటీసీఎక్స్) రెండవ ఎడిషన్‌తో మహోన్నతంగా తిరిగి వస్తోంది. 2023లో దాని ప్రారంభ అధ్యాయం యొక్క అద్భుతమైన విజయం, విస్తృత ప్రశంసలను సంపాదించిన నేపథ్యంలో, ఈ సమావేశానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా మద్దతు కూడా లభించింది. ఫిబ్రవరి 17 నుండి 19 వరకు ఆంధ్రప్రదేశ్‌లోని పరమ పవిత్రమైన ఆలయ నగరమైన తిరుపతిలో ఇది జరగనుంది. టెంపుల్ కనెక్ట్ (ఇండియా) ద్వారా అభివృద్ధి చేయబడిన ఐటీసీఎక్స్, ప్రపంచవ్యాప్తంగా దేవాలయాల సమగ్ర నిర్వహణకు ప్రత్యేకంగా అంకితమైన ప్రపంచంలోని మొట్టమొదటి ప్రతిష్టాత్మక వేదికగా నిలుస్తుంది. ఇది ఆలయ ఆర్థిక వ్యవస్థ యొక్క పరిపాలన, కార్యకలాపాలు, పురోగతిలో శ్రేష్ఠతను సాధికారపరచడం లక్ష్యంగా పెట్టుకుంది.

## 3వ ఎడిషన్‌తో తిరిగొచ్చిన రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్



**విజయవాడ మేజర్ న్యూస్ :** సమకాలీన హిప్-హాప్ బీట్స్ తో బాలీవుడ్లో ప్రసిద్ధి చెందిన శ్రావ్యమైన గీతాలను మిశ్రమం చేసిన తమ మూడవ ఎడిషన్ కోసం సీగ్రమ్ రాయల్ స్టాగ్ బూమ్ బాక్స్ మళ్లీ వచ్చింది. ఈ సీజన్ ను మిర్చి తయారు చేస్తుండటంతో, ఈ లీనమయ్యే మ్యూజిక్ ఫెస్టివల్ ఈ నెల 14న ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియాప్రివ్యూలో రాబోతున్న శ్రేణిని ప్రదర్శించింది. ఈ విలక్షణమైన సాంస్కృతిక కలయిక సంప్రదాయబద్ధమైన, ఆధునిక భారతదేశపు సంగీతం యొక్క కూడలిని పునర్నిర్వచించడం కొనసాగించింది. బ్రాండ్ యొక్క 'లివింగ్ ఇట్ లార్జ్ లీ' సిద్ధాంతానికి చిహ్నంగా నిలిచింది. ఈ ఫెస్టివల్ హైదరాబాద్, ముంబయి, గురుగ్రామ్, గౌహతి నాలుగు ప్రధాన యువ కేంద్రాల్లో ప్రయాణించింది.

## వచ్చిన 6 నెలలకే రాష్ట్రం రావణకాష్టమైంది



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి అధికారంలోకి వచ్చిన 6 నెలలకే రాష్ట్రం రావణకాష్టంలా చేస్తున్నారని ఎన్టీఆర్ జిల్లా వైసీపీ వాలంటీర్ వింగ్ అధ్యక్షులు చందా కిరణ్ తేజ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఒక ప్రక్క విచ్చలవిడిగా మద్యం అమ్మకాలు జోరుగా జరుగుతున్నాయి. కోడి పందాలు, జూదాలు అక్రమాలకు పాల్పడుతున్నారు. నాడు వైఎస్ఆర్సీపీ జగన్ ప్రభుత్వంలో ఎటువంటి అక్రమాలు వివిధ రకాలైన నష్టాలు జరగలేదని, నేరుగా వాలంటీర్స్ గడప గడపకు వెళ్ళి ప్రతిఒక్క పథకం అందించారు. ఈ రోజు వాలంటీర్ల వ్యవస్థను పూర్తిగా తీసేసి పక్కకి నెట్టేశారు. రాబోవు రోజుల్లో మీ కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు కూల్చడం ఖాయం. రాష్ట్ర ప్రజలు అన్నీ జిల్లాలు మరి ముఖ్యంగా ఎన్టీఆర్ జిల్లా ప్రజలు, వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు ఈ సారి వచ్చే స్థానిక ఎలెక్షన్స్ లో దేవినేని అవినాష్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ జెండా ఎగురవేస్తం మీకు తగిన బుద్ధి చెప్పుతం అని తెలియజేశారు.

## వైభవంగా లక్ష్మీ గణపతి హోమం



**గుడివాడ, మేజర్ న్యూస్:** సంకష్టహర చతుర్థి సందర్భంగా గుడివాడ మెయిన్ రోడ్ లో వేంచేసిన శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థాన మండపంలో లక్ష్మీ గణపతి హోమం పెద్ద ఎత్తున నిర్వహించారు. 90 మంది దంపతులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమాలు ముగిసిన అనంతరం వేద పండితులు హోమగుండంలో పూర్ణాహుతిని సమర్పించారు. లోక కళ్యాణార్థమే దేవస్థానములో శ్రీ లక్ష్మీ గణపతి సంకటహర హోమం నిర్వహించినట్లు ఈవో శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సిబ్బంది పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ సిబ్బందికి ఉచిత రవాణా సౌకర్యం కల్పించాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** ఆర్టీసీ సిబ్బందికి ఏపీఎస్ ఆర్టీసీ సర్వీసులలో ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించాలని ఆర్టీసీ రాష్ట్ర చైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు ఆర్టీసీ యూనియన్ నాయకులు మండల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. శుక్రవారం మచిలీపట్నంలో ఆర్టీసీ చైర్మన్ ను కలిసిన యూనియన్ నాయకులు పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జీవన భృతి, సూపర్ లగ్జరీ, గరుడ, ఇంద్ర సర్వీసులలో ఉచితంగా రవాణా సౌకర్యం ఆర్టీసీ సిబ్బందికి కలిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## విక్కుర్తిని కలిసిన కోడూరు మండల యువత



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** వృత్తి, వ్యాపార రంగాలలో పలు ప్రాంతాల్లో స్థిరపడిన కోడూరు మండలానికి చెందిన యువకులు సంక్రాంతికి స్వగ్రామాలకు వచ్చిన సాఫ్ట్వేర్ ఉద్యోగులు తిరగు ప్రయాణంలో ప్రముఖ పారిశ్రామికవేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువత మాట్లాడుతూ మన ప్రాంతాలలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ యువతకు మార్గదర్శంగా నిలుస్తున్న విక్కుర్తి సేవలు అభినందనీయమని, నియోజకవర్గంలో ఆయన చేస్తున్న సేవలకు తమ వంతు సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని తెలుపుతూ పుష్ప గుచ్చాలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పార్టీలకతీతంగా కోడూరు మండలంలోని పలు గ్రామాలకు చెందిన యువత పాల్గొన్నారు.

## గ్రామాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దాలి



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పులిగడ్డ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నూతన పారిశుద్ధ్య రిక్షాలను సర్పంచ్ ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలను స్వచ్ఛంగా తీర్చిదిద్దాలని లక్ష్యంతో పంచాయతీ కార్యాలయాలకు పారిశుధ్య రిక్షాలను పంపిణీ చేసిందని ఈ రిక్షాల ద్వారా గ్రామంలోని ప్రతి రోడ్డుకి వెళ్లి చెత్తను తొలగించి గ్రామాలను స్వచ్ఛంగా తయారు చేసుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షులు పులిగడ్డ పిచ్చేశ్వరావు, సెక్రటరీ అనిత, పంచాయతీ సిబ్బంది, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెల్లి సాంబశివరావు కుటుంబ సభ్యులను నెట్టెం రఘురాం పరామర్శ



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత అఖిలభారత ఎన్టీఆర్ అభిమాన సంఘ నాయకులు వడ్డేల్లి సాంబశివరావు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి, టిడిపి జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం పరామర్శించారు. సాంబశివరావు సతీమణి సరోజినీ దేవి పరమపదించగా శుక్రవారం నాడు వారి స్వగృహములో సరోజినీ దేవి చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నేతలు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం అవసరం



### రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయండి

### ఉప రవాణా అధికారి ఎ. మోహన్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రమాదాల నివారణలో ప్రజల భాగస్వామ్యం అవసరమని, రహదారి భద్రతా మాసోత్సవాల ద్వారా ప్రజలను చైతన్యవంతులను చేసి రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు జిల్లాలో రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఉప రవాణాశాఖ అధికారి ఎ. మోహన్ తెలిపారు. జిల్లా రవాణాశాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 15వ తేదీ వరకు జిల్లాలో నిర్వహించనున్న రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణ పై రవాణా శాఖ ఉప రవాణా అధికారి ఎ. మోహన్ నగరంలోని ఆయన కార్యాలయంలో శుక్రవారం మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ రహదారి భద్రతా పట్ల ప్రజలలో పూర్తి అవగాహన కల్పించడంతో పాటు మోటర్ వాహనాల చట్టాల గురించి వివరించేలా జిల్లాలో నెల రోజుల పాటు పలు కార్యక్రమాలను నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రమాదాల నివారణకు రవాణా శాఖ ఆధ్వర్యంలో పోలీస్, వైద్య ఆరోగ్య, ఆర్అండ్బి, జాతీయ రహదారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధుల సహకారంతో అనేక కార్యక్రమాలను చేపట్టడం ద్వారా కొంత మేరకు ప్రమదాలను నివారించగలుగుతున్నామన్నారు. పూర్తి స్థాయిలో ప్రమాదాలను అరికటేందుకు ప్రజలలో అవగాహన కల్పించడం కీలకమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా సీట్ బెల్ట్ హెల్మెట్ ధరించడం తప్పనిసరి చేశామన్నారు. ట్రాఫిక్ నిబంధలను పాటించని వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటున్నామన్నారు, లారీ బస్సు డ్రైవర్లకు ప్రత్యేక అవగాహన సదస్సులను నిర్వహించి ట్రాఫిక్ రూల్స్ పాటించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో గత ఏడాది 1343 రోడు ప్రమాదాలు సంభవించగా 431 మంది మరణించడం జరిగిందని 1159 మంది క్షతగాత్రులయారన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం డ్రైవింగ్ సమయంలో ఫోన్ మాట్లాడటం రోడ్డు ప్రమాదాలకు అధిక కారణాలు అయ్యాయన్నారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించడం ర్యాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ లకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కేసులు నమోదు చేస్తున్నప్పటికి ప్రమాదాలు జరుగుతునే ఉన్నాయన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలలో అవగాహన కల్పించేందుకు రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ర్యాలీలు, డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరాలు అవగాహన సదస్సులు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కళాశాలు. పాఠశాలలో సదస్సులు నిర్వహించడంతో పాటు ప్రమాదాలకు గల కారణాలను తెలియజేస్తూ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించి విద్యార్థులను చైతన్య వంతులను చేస్తున్నామన్నారు. వాహన దారులు చేసిన చిన్న చిన్న తపిదాల వలన జరిగే రోడ్డు ప్రమాదాల కారణాంగా వారి జీవితాలతో పాటు కుటుంబ సభ్యులు, ప్రాయాణీకుల జీవితాలు చిన్నాబిన్నమైన సంఘటనలను కళ్ళకు కట్టినట్టు తెలియజేస్తూ రూపొందించిన లగు చిత్రాలు, చాయ చిత్రాలు ప్రదర్శించడం ద్వారా డ్రైవర్ల ప్రవర్తనలో మార్పు తీసుకువచ్చేందుకు మాసోత్సవాల ఎంతో దోహదపడుతాయన్నారు. జిల్లా యంత్రాంగం సహకారంతో పోలీస్, వైద్య ఆరోగ్య, ట్రాన్స్ పోర్ట్, ఆర్ అండ్ బీ, జాతీయ రహదారులు, మోటర్ వాహనాల డీలర్లు, విద్యా శాఖ అధికారులు, ప్రైవేట్ డ్రైవింగ్ శిక్షణా కళాశాల యాజమాన్యం భాగస్వామ్యంతో భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నట్లు మోహన్ తెలిపారు. అనంతరం రహదారి భద్రతా గుడ్ సమరిటన్ పై రూపొందించిన పోస్టర్లను రవాణా అధికారులు విడుదల చేశారు. ప్రాతికేయుల సమావేశంలో రవాణాశాఖ అధికారులు ఆర్. ప్రవీణ్, కె. వెంకటేశ్వరరావు, కె. శివరాం గౌడ్, సత్యన్నారాయణ, అబ్దుల్ సత్తార్, రవాణా ఉద్యోగుల సంఘం జోనల్ అధ్యక్షుడు ఎం. రాజుబాబు, వీడు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి వాసు తదితరులు పాల్గొన్నారు.




## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత పాటించాలి

### విజయవాడ సెంట్రల్ శాసనసభ సభ్యులు, ప్రభుత్వం విప్ బోండా ఉమా మహేశ్వర రావు

**విజయవాడ, మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి భద్రతా మాసం సందర్భంగా రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ యన్ టి ఆర్ జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు బేతు రామ మోహన్ రావు ఆధ్వర్యంలో తయారు చేసిన ప్రచార సామాగ్రి కరపత్రాలు, గోడ పత్రాలని విజయవాడ సెంట్రల్ శాసనసభ సభ్యులు బోండా ఉమా మహేశ్వర రావు ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్క వాహన వినియోగ దారులు తప్పని సరిగా రహదారి భద్రతా పై అవగాహన కలిగి ఉండాలి అని , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వలో రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నారు అని రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ సంస్థ తరుపున యన్. టి. ఆర్. జిల్లాలో బేతు రామ మోహన రావు అనేక రోడ్డు సేఫ్టీ అవగాహన కార్యక్రమాలు నిర్వహించిబాగా పనిచేస్తున్నారు అని ఈ సంవత్సరం సడక్ సురక్ష జీవన్ రక్ష అనే నినాదం తో ప్రచార సామాగ్రిని నా చేతులు మీదుగా ప్రారంభించటమ్ చాలా సంతోషం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యన్ టి ఆర్ జిల్లా ప్రాంతీయ అధ్యక్షులు బేతు రామ మోహన్ రావు మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా ఒక మహిళ ఆర్. కె. దుర్గ పద్మజ నేతృత్వంలో ఈ జిల్లా అధ్యక్షులు గా పనిచేసి సంస్థ కి మంచి పేరు తెస్తున్నానని అని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రోడ్డు సేఫ్టీ యన్ జి ఓ రాష్ట్ర అధ్యక్షురా లు ఆర్. కనక దుర్గ పద్మజ, సభ్యులు బంగారయ్య, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

## బాధ్యతగల ప్రజా ప్రతినిధి అంటేనే మంత్రి పార్థసారధి



**పామర్రు జనవరి 17 మేజర్ న్యూస్ :** ఎవరికి ఏమి జరిగినా నాకెందుకులే అనుకునే ప్రజలు ఉన్న ప్రస్తుత తరుణంలో రాష్ట్ర మంత్రిగా ఉండి కూడా ఒత్తిడిలో ఎన్ని పనులు ఉన్నా ఆపుకుని రోడ్డు పక్కన పడి ఉన్న క్షతగాత్రులను స్వయంగా ఆసుపత్రికి పంపించిన సంఘటన పామర్రు మండలం కనుమూరు గ్రామం వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. ఈ సంఘటనకు సంబంధించి సేకరించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రాష్ట్ర గృహ



నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తన స్వగ్రామమైన పామరు నియోజకవర్గం మొవ్వ మండలం కారకంపాడు గ్రామం నుండి అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో జరిగే క్యాబినెట్ సమావేశానికి వెళుతూ మార్గమధ్యంలో కనుమూరు వద్ద రోడ్డు ప్రక్కన మోటార్ సైకిల్ పై నుండి ఇద్దరు వ్యక్తులు రోడ్డు పక్కన పడి తీవ్రంగా గాయపడి ఉండటం గమనించారు. వెంటనే తన కాన్వాయ్ ఆపి సంఘటనా స్థలంలో ఉన్న క్షతగాత్రులు ఇరువురిని తన కాన్వాయ్ వాహనంలో ఉయ్యూరు ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించి అటునుండి క్యాబినెట్ సమావేశానికి వెళ్లారు. హడావుడిలో, పని ఒత్తిడిలో ఉండి కూడా ఈ విధంగా రోడ్డు పక్కన పడి ఉన్న క్షతగాత్రులను మానవతా దృక్పథంతో ఆసుపత్రికి స్వయంగా దగ్గర ఉండి పంపించి వెళ్లడంతో ఇది చూసిన స్థానిక ప్రజలు మంత్రి పార్థసారధిని అభినందిస్తున్నారు. కాగా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగినట్లు గుర్తించిన పామర్రు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# హైవేలపై ప్రయాణించే టూ వీలర్స్ వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



## జిల్లా కలెక్టర్ డీ కే బాలాజీ

**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** హైవేలపై ప్రయాణించే టూ వీలర్స్ వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన శుక్రవారం కలెక్టరేట్లో జరిగింది. జిల్లాలో రోడ్డు ప్రమాదాలు వాటి నివారణకు తీసుకుంటున్న చర్యలపై కమిటీ సమీక్షించింది. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్స్ గుర్తించి, సంబంధిత శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలన్నారు. హిట్ అండ్ రన్ కేసులు కలెక్టర్ సమీక్షిస్తూ సకాలంలో కేసు వివరాలు సంబంధిత సైట్ లో నమోదు చేయడం ద్వారా క్షతగాత్రులకు బాధితులకు భీమా అందేలా చూడాలన్నారు, నేరాలు దోపిడీలు వంటివి జరగకుండా హైవేలపై సరైన లైటింగ్ ఏర్పాటు చేయాలన్నారు జాతీయ రహదారి 65 గురజాడ క్రాసింగ్ అండర్ పాస్ వద్ద లైటింగ్, డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని, అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ముఖ్య కేంద్రం మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రస్తుతం ఉన్న సిగ్నల్స్ అన్ని పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, పరాస్ పేట, బుట్టాయిపేట, జవారిపేట, నాగపోతరావు సెంటర్ వంటి ప్రాంతాల్లో సిగ్నల్స్ లేని చోట్ల వాటిని ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లపై పశువుల సంచారం ఎక్కువగా ఉండటం వల్ల ప్రమాదాలకు ఆస్కారం కలుగుతున్నదని, ఈ సమస్య పరిష్కారానికి పశువుల కొమ్ములకు రేడియం పెయింట్ లేదా స్టిక్కర్ లేదా బెల్ట్ ఏది ఉత్తమమో ఆలోచించి చర్యలు తీసుకోవాలన్నారు. గో సంరక్షణ సంఘాలతో మీటింగ్ పెట్టి పశువులను రోడ్లపై వదలకుండా పశు పోషకులలో అవగాహన కల్పించాలన్నారు. నగరంలో ఆటోల రద్దీ నియంత్రణకు నిర్దేశించిన ఆటోస్టాండ్స్ వినియోగించేలా చూడాలన్నారు. నగరంలో ఫ్లెక్సీలు సమస్య నివారణకు ప్రతిరోజు రాత్రుళ్ళు తొలగించే చర్యలు చేపట్టాలన్నారు. ప్రధాన రహదారుల్లో షాపులు వ్యాపార సంస్థల ప్రాంతాల్లో శానిటేషన్ సమస్య పరిష్కారానికి రాత్రుళ్ళు చెత్త సేకరణ ప్రారంభించాలన్నారు. హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం, అవగాహన రహిత్యంతో ప్రమాదాలు బారిన పడకుండా హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా చూడాలని, ముఖ్యంగా హైవేలపై టూ వీలర్స్ వారందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించేలా, హెల్మెట్ లేనివారు వెంటనే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.

పాఠశాలలు, కళాశాలల ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్స్, సైన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. గత సమావేశంలో చర్చించిన అంశాలపై ఆయా శాఖలు తీసుకున్న చర్యానివేదిక తొలుత రవాణా అధికారులు కలెక్టర్కు సమర్పించారు. ఈ సమావేశంలో డి ఆర్ ఓ కే చంద్రశేఖర్ రావు, జిల్లా రవాణా శాఖ అధికారి బి ఎస్ ఎస్ నాయక్, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ బాపిరాజు, ట్రాఫిక్ సిఐ శివకుమార్, జిల్లా ప్రజా రవాణా అధికారి వాణిశ్రీ, జాతీయ రహదారుల సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ లత, ఆర్ అండ్ బి ఈఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# "నవోదయ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన గన్నవరం ఎం.ఈ.ఓ రవికుమార్"

**గన్నవరం, జనవరి 17, మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రమైన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం జరుగునున్న నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాలను శుక్రవారం గన్నవరం మండల విద్యాశాఖ అధికారి కొండా రవికుమార్ పరిశీలించారు. ఆరు మండలాల నుంచి బాలుర ఉన్నత పాఠశాలలో 11 గదులలో గది కి 24 మంది విద్యార్థులు చొప్పున 263 మంది, బాలికల ఉన్నత పాఠశాలలో 12 గదులలో గది కి 24 మంది విద్యార్థులు చొప్పున 288 విద్యార్థులు ఈ పరీక్షకు హాజరు కానున్నారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటు చేశారు. బాలుర ఉన్నత పాఠశాల పరీక్షా నిర్వహణ అధికారిగా గొట్టం వెంకట రవిబాబు, బాలికల ఉన్నత పాఠశాల నిర్వహణ అధికారిగా ఝాన్సీ వ్యవహరిస్తున్నారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సిబ్బంది కి సూచించారు.



# ఇది ప్రజా ప్రభుత్వమా లేక జూదాల ప్రభుత్వమా?



**కంచికచర్ల జనవరి 17 మేజర్ న్యూస్ :** సంస్కృతి, సంప్రదాయాల పేరుతో గ్రామీణ ప్రాంత ప్రజలను అధికార పార్టీ వారు జూదాల రొంపులో దించుతున్నారని నందిగామ నియోజకవర్గ బి ఎస్ పి పార్టీ ఇంచార్జ్ కంచికచర్ల ఎంపిటిసి సభ్యులు బర్రె ఉదయ్ కిరణ్ విమర్శించారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు.ఇది ప్రజా ప్రభుత్వ మా జూదాల ప్రభుత్వమా అని ప్రశ్నించారు.కూటమి ప్రభుత్వం వచ్చి దాదాపు ఏడు నెలల అయినా ప్రజలకు రేషన్ కార్డులు, కొత్త పింఛన్లు ఇవ్వకుండా ప్రభుత్వం ప్రజల్ని ఆర్థికంగా నష్టపరుస్తూ జూదాల సంస్కృతిని పెంచి పోషిస్తుందని దుయ్యబట్టారు. నియోజకవర్గంలో మాయ కూటమి నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని కీసర, గండేపల్లి,నందిగామ తదితర ప్రాంతాలలో హైకోర్టు ఉత్తర్వులను సైతం తుంగలో తొక్కారన్నారు.పెద్ద పెద్ద బరులు వేసి ఎదేచ్ఛగా

### జూదాల నిలయంగా నందిగామ నియోజకవర్గం

### అధికార పార్టీ కనుసన్నల్లో నందిగామ నియోజకవర్గంలో యదేచ్ఛగా సాగిన కోడిపందాలు,జూదాలు

### నందిగామ బీఎస్పీ ఇంచార్జ్ బర్రె ఉదయ్ కిరణ్

కోడిపందాలు,గుండాట, పేకాట క్యాసినో వంటి జూదాలను నిర్వహించి వారి అధికార దాహాన్ని పరాకాష్టకు చేర్చారన్నారు.ఇప్పటికే గ్రామీణ ప్రాంత యువత గంజాయి మత్తులో తమ యొక్క జీవితాలను చిన్నాభిన్నం చేసుకుంటుంటే వారిని కాపాడాల్సిన ప్రభుత్వం వారు కఠినమైన చర్యలు తీసుకోకపోగా జూదాలు, కోడిపందాల విష సంస్కృతికి బానిసలను చేస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో అనేక గ్రామీణ ప్రాంతాల ప్రజల మౌలిక వసతుల కల్పన లో ప్రభుత్వం ఇప్పటివరకు ఎటువంటి చర్యలు తీసుకున్న దాఖలాలు లేవన్నారు.ఇప్పటికీ నియోజకవర్గంలో అనేక గ్రామాల ప్రజలు త్రాగునీరు లేక అనేక అవస్థలు పడుకున్నారని గుర్తు చేశారు.ఆంధ్ర రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు అనుసరించి కోడిపందాలు అరికట్టడం కోసం గౌరవనీయ డీజీపీ ఆదేశాల మేరకు పోలీసుల వారు నిర్వహించిన డ్రోన్ల పర్యవేక్షణ ఎక్కడికి వెళ్లిందని ఉదయ్ ప్రశ్నించారు.నందిగామ ఏసిపి సుమోటోగా తీసుకొని నిర్వాహకుల మీద కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.నిర్వాహకుల మీద సెక్షన్ 10 ఆంధ్రప్రదేశ్ గేమింగ్ యాక్ట్ 1974, సెక్షన్ 34 జంతు హింస నివారణ చట్టం 1960 ల ప్రకారం క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వాలు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి తప్ప ప్రజలను వారి ఆలోచనలను తప్పుడు మార్గంలో తీసుకొని వెళ్లే విధంగా ఉండకూడదని ఉదయ్ కిరణ్ సూచించారు.



## నలభై వేలకు దగ్గరగా తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు

**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాలు నలభై వేల మార్కుకు చేరువైనట్లు అవనిగడ్డ నియోజకవర్గ తెలుగుదేశం నేతలు బొబ్బా గోవర్ధన్, బండే శ్రీనివాసరావులు తెలిపారు. టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చివరి అంకానికి చేరుకున్న తరుణంలో ప్రతీ ఒక్క తెలుగుదేశం పార్టీ అభిమానికి సభ్యత్వం అందించేలా నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో స్పెషల్ డ్రైవ్ ఏర్పాటు చేసారు.గతంలో స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం పొందిన ప్రతీ ఒక్కరినీ గుర్తించి వారి సభ్యత్వాలు రెన్యువల్ చేస్తున్నట్లు తెలిపారు. అవనిగడ్డ నియోజకవర్గంలో సభ్యత్వాలు నమోదు చేసేందుకు మండల గ్రామ స్థాయి నేతలంతా సహకరించాలని, ఎవరికి సభ్యత్వం కావాలన్నా నియోజకవర్గ కార్యాలయంలో పార్టీ వాలంటీర్లు అందుబాటులో ఉంటారని ఈ సందర్భంగా బొబ్బా గోవర్ధన్ సూచించారు. కోడూరు మండలంలో మిగిలిన సభ్యత్వాలను శుక్రవారం పూర్తి చేయగా ఈ కార్యక్రమంలో గోగినేని సోమశేఖర రావు, మేడికొండ విజయ్, గంజాల సుందరరావు, బచ్చు రఘునాథ్, రేపల్లె ప్రతాప్, కాగిత ఆంజనేయులు, హరికుమార్, కురాకుల శివయ్య, శివ ప్రసాద్, బండే వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ జడ్పీటీసీ కొల్లూరి జన్మదిన వేడుకలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి, మాజీ జడ్పిటిసి కొల్లూరు వెంకటేశ్వరరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, నియోజవర్గ నేత బొబ్బ గోవర్ధన్ల ఆధ్వర్యంలో కొల్లూరు వెంకటేశ్వరరావు పుట్టినరోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కొల్లూరు వెంకటేశ్వరరావును పూల మాలలు, శాలువాతో సత్కరించి మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కొల్లూరి అభిమానులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రశేఖర రావు ప్రథమ వర్ధంతి




**ఘంటసాల, మేజర్ న్యూస్:** గొర్రెపాటి విద్యా ట్రస్ట్ కోశాధికారి గొర్రెపాటి చంద్రశేఖర్ రావు సేవలు ఆదర్శనీయమని ఎన్ఆర్ఐ గొర్రె రంగనాథ బాబు -ఇందిరా దంపతులు పేర్కొన్నారు శుక్రవారం ఘంటసాల లో చంద్రశేఖర రావు ప్రథమ వర్ధంతి సందర్భంగా చంద్రశేఖర రావు చిత్రపటానికి ఎన్నారై రంగనాథబాబు-ఇందిరా దంపతులతో పాటు పలువురు ప్రముఖులు నివాళులర్పించారు. జడ్పీ మాజీ ఉపాధ్యక్షుడు గొర్రె పాటి వెంకట రామకృష్ణ మాట్లాడుతూ ఎన్నారై రంగనాథ బాబు సహకారంతో గొర్రెపాటి విద్యా ట్రస్ట్ కోశాధికారిగా చంద్రశేఖర రావు గత 30 ఏళ్ల నుంచి పనిచేస్తూ అనేక సామాజిక సేవ కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎన్నారై వేమూరి రాజేష్, చల్లపల్లి విజయ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపల్ నాగళ్ళ భీమారావు, ఘంటసాల యు.వి.ఆర్ గొర్రెపాటి స్కూల్ ప్రిన్సిపల్ లోయ నాగేశ్వరరావు, మచిలీ పట్నం విశ్రాంత జనరల్ మేనేజర్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, బండి పరత్పరరావు, కొండపల్లి రామకృష్ణ, బలే వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఘనంగా జరగనున్న ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

### మండల తెలుగుదేశం అధ్యక్షులు కోగంటి బాబు



**కంచికచర్ల జనవరి 17 మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ నేత తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్య మంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమం కంచికచర్ల మండలంలో శనివారం జరపనున్నట్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోగంటి బాబు తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు, అనంతరం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మండలంలో ప్రతి గ్రామంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కూటమి కుటుంబ సభ్యులందరూ పాల్గొనాలని కోగంటి కోరారు.

### ఆరోగ్య సలహాలు.. ఆరోగ్యమే మహాయోగం

## 20న పున:ప్రారంభం, మీ జీ తెలుగులో!




**అమరావతి, జనవరి 17 మేజర్ న్యూస్ :** వైవిధ్యభరిత మైన వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలను అందిస్తున్న ఛానల్ జీ తెలుగు. ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు అందించే సలహాలు, సూచనలతో సంపూర్ణ ఆరోగ్యాన్ని పెంపొందించుకునే సమగ్ర సమాచారం అందించే కార్యక్రమం ఆరోగ్యమే మహాయోగం. 1278 ఎపిసోడ్స్ సుదీర్ఘకాలం పాటు ప్రసారమైన ఆరోగ్యమే మహాయోగం అశేష ప్రేక్షకాదరణ అందుకుంది. మరింత సమగ్ర సమాచారం, సరికొత్త సందేహాలు, సలహాలతో ఆరోగ్యమే మహాయోగం పున:ప్రారంభం జనవరి 20న, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు ఉదయం 8:30 గంటలకు, మీ జీ తెలుగులో!. ఈ కార్యక్రమానికి అన్నపూర్ణ వ్యాఖ్యాతగా వ్యవహరించనుండగా ప్రముఖ ఆరోగ్య సలహాదారులు మంతెన సత్యనారాయణ రాజు ప్రేక్షకుల సమస్యలు, సందేహాలకు సరైన సలహాలు అందిస్తారు. సంపూర్ణ ఆరోగ్యకరమైన జీవితానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో, శారీరక, మానసిక ఆరోగ్యానికి జీవన శైలిలో చేసుకోదగిన సూచనలు ఈ కార్యక్రమం ద్వారా పొందవచ్చు. ఆరోగ్యం, ఫిట్నెస్, ఆహారం, అందం.. మొదలైన అంశాలపై సమగ్ర సమాచారం పొందేందుకు మంతెన సత్యనారాయణ రాజు అందించే సూచనలు, సలహాల కోసం జీ తెలుగు అందిస్తున్న ఆరోగ్యమే మహాయోగం కార్యక్రమాన్ని తప్పక చూడండి!

## వైభవంగా త్యాగరాజ ఆరాధనోత్సవాలు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** సంగీత జగద్గురువు శ్రీ త్యాగరాజ స్వామి178వ ఆరాధనోత్సవాలు శుక్రవారం అత్యంత వైభవంగా జరిగాయి. స్థానిక త్యాగరాజ మందిరంలో డాక్టర్ పాలపర్తి శ్యామలానంద ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన భక్తి సంగీత సభా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యావేత్త కొండవీటి ఈశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తి సంగీత కళానిధి బ్రహ్మశ్రీ పప్పు సదాశివ శాస్త్రి ఆలపించిన త్యాగరాజ కీర్తనలు ఆద్యాంతము శ్రోతలను అలరించాయి.వారి కీర్తనలకు వాయులీనం బ్రహ్మశ్రీ పాలపర్తి ఆంజనేయ శాస్త్రి, మృదంగం బ్రహ్మశ్రీ చావలి కృష్ణమోహన్ లు సహకరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుపండితులు డాక్టర్ గుడిసేవ విష్ణు ప్రసాద్, ఘనాపాటి నౌదూరి విశ్వనాధ శర్మ తదితరులు పాల్గొనగా పెద్ద సంఖ్యలో మహిళలు, వర్ధమాన గాయనీ గాయకులు పాల్గొన్నారు.

# నూతన పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్మాణానికి శంకుస్థాపన





**పామర్రు జనవరి 17 మేజర్ న్యూస్ :** తోట్లవల్లూరు మండలం బొడ్డపాడు గ్రామంలో నూతనంగా పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్మించేందుకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద మూడు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పిరమిడ్ ధ్యాన కేంద్రంకు నేషనల్ విజిటేరియన్ మూమెంట్ అధ్యక్షులు, కడ్తాల్ మహేశ్వర మహా పిరమిడ్ అడిషనల్ ట్రస్టీ శివనాగకృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. ప్రపంచ పిరమిడ్ ధ్యాన కేంద్రాల వ్యవస్థాపకులు జగద్గురువు బ్రహ్మర్షి పితామహ పత్రీజీ దివ్య ఆశీస్సులతో ప్రపంచ శాంతి కోసం, ఆరోగ్య, ఆనంద., ఆర్థిక అభివృద్ధి కోసం, ధ్యాన జగత్, శాకాహార జగత్,పిరమిడ్ జగత్, జ్ఞాన జగత్ అభివృద్ధి కోసం ఈ పిరమిడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు శివ నాగ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని బొడ్డపాడు గ్రామ సర్పంచ్, కృష్ణాజిల్లా పిరమిడ్ సేవాదళ్ కన్వీనర్ మూడే శివశంకర రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులందరూ ధ్యానం చేసి, శాఖాహారం తీసుకుని, పిరమిడ్ శక్తిని ఉపయోగించుకొని ఆరోగ్యాన్ని, ఆనందాన్ని పొందవలసినదిగా పిలుపునివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, ఉప సర్పంచ్ కె.శివశంకర్, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శీలం మధుబాబు, విఆర్ఓ నాగేశ్వరరావు, ఎన్. శివరామకృష్ణ, ఎన్.జయరాం, బివెంకట రామయ్య, జి.జె.నాగేశ్వరావు, ఎ. శ్రీనివాసమూర్తి, వి.చిట్టిబాబు, బి.చిన్నబాబు, డి. తిరుపతయ్య, గ్రామ పంచాయతీ సభ్యులు, అధికారులు, ధ్యాన బంధువులు, నాయకులు, పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎదురుమొండి - గొల్లమంద రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల 45 లక్షలు మంజూరు



**అవనిగడ్డ, మేజర్ న్యూస్ :** నాగాయలంక మండలం ఎదురుమొండి - గొల్లమంద రోడ్డు నిర్మాణానికి రూ.13 కోట్ల 45 లక్షలు మంజూ రైనట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృష్ణానది వరదల ప్రభావానికి పూర్తిగా కోతకు గురైన ఎదురుమొండి - గొల్లమంద రోడ్డు సమస్యను ఇటీవల తాను, జిల్లా కలెక్టర్ స్వ యంగా పరిశీలించి సమస్యను వీడియో తీయించి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన ప్రత్యేక చొరవ తీసుకొని నిధులు మంజూరు చేయించారని ఎమ్మెల్యే తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చొరవతో ఆంధ్రప్రదేశ్ రూరల్ రోడ్స్ ప్రాజెక్టు కింద ఆసియా ఇండస్ట్రీయల్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ బ్యాంకు నిధులు రూ.13 కోట్ల 45 లక్షలు మంజూరు చేసినట్లు వివ రించారు. ఎదురుమొండి నుంచి బ్రహ్మయ్యగారిమూల మీదుగా గొల్లమంద వరకు కరకట్ట బలోపేతం, నూతన రహదారి నిర్మాణం కోసం నిధులు మం జూరు చేసినట్లు తెలిపారు. గొల్లమంద రోడ్డు నిర్మాణంతో పాటు, ఎదురు మొండి దీవుల పరిరక్షణకు దోహదం చేసేలా నిధులు మంజూరు చేసిన పవన్ కళ్యాణ్‌కు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ ధన్యవాదములు తెలిపారు.

# ఐక్యతతోనే యాదవుల అభివృద్ధి సాధ్యం



**భారత ,భాగవత,పురాణ ఇతిహాసాల్లో యాదవుల ప్రాముఖ్యత తెలుసుకోవాలి**

**ఆంధ్రభోజుడు రాయుల వారి చరిత్ర ప్రతి యాదవుడూ తెలుసుకోవాలి**

**యాదవవంశతిలకం శ్రీకృష్ణదేవరాయలు**

**అఖిల భారత యాదవ మహాసంఘం పొలిటికల్ ఎఫైర్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్**

**విజయవాడ మేజర్ న్యూస్:** ఐక్యత తోనే యాదవుల అభివృద్ధి సాధ్యమని అఖిల భారత యాదవ మహాసంఘం పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు.సాహితీ సమరాంగణ సార్వభౌమ, ఆంధ్రభోజుడు, ఆముక్త మాల్యద గ్రంథకర్త శ్రీకృష్ణ దేవరాయల 554 వ జయంతి సందర్భంగా అఖిల భారత యాదవ మహాసంఘం నేతలు కృష్ణా జిల్లా ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో చారిత్రక పుణ్యక్షేత్రంగా వెలుగొందుతున్న ఆంధ్ర మహావిష్ణువు శ్రీ కాకుళేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగణంలో ఉన్న ఆముక్తమాల్యద మండలంలోని తెలుగు వల్లభుడు శ్రీకృష్ణ దేవరాయలు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అఖిల భారత యాదవ మహాసంఘం పొలిటికల్ అఫైర్స్ కమిటీ చైర్మన్ గొరిపర్తి శ్రీనివాస్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విజయనగర సామ్రాజ్య జైత్రయాత్రలో భాగంగా శ్రీకాకుళంలో వేంచేసియున్న శ్రీకాకుళేశ్వ ర స్వామి వారి ఆలయంలో బసచేసిన శ్రీకృష్ణ దేవరాయల వారికి స్వామివారు స్వప్నంలో సాక్షాత్కరించి ఆముక్తమాల్యద గ్రంథ రచనకు శ్రీకారం చుట్టాలని ఆదేశించగా మరునాడు ఉదయమే రాయల వారు ఆలయ ప్రాంగణంలోని మండపంలో గ్రంథ రచనకు ఉపక్రమించారని , కృష్ణా నదీ లో వరద ఉధృతి కొనసాగడంతో రాయల వారు శ్రీకాకుళేశ్వర స్వామి వారి ఆలయ ప్రాంగ ణంలోని మండపంలోనే ఆముక్తమాల్యద గ్రంథ రచన పూర్తిచేసి స్వామివారికి సమర్పించారన్నారు.అముక్త మాల్యద గ్రంథంలో రాయల వారు తెలుగు బాష, ఔన్నత్యాన్ని ప్రాశస్త్యాన్ని ప్రస్తావించి తెలుగు బాష పట్ల తన అవ్యాజ మైన అనురక్తిని చాటుకున్నారన్నారు.దివంగత మాజీ జెడ్పీ చైర్మన్ కుక్కల నాగేశ్వరరావు జిల్లా పరిషత్ చైర్మన్గా ఉన్న సమయంలో పలు రంగాల్లో నిష్ణా తులైన అతిరథమహారథుల చేతులమీదుగా, తెలుగు సాంప్రదాయ కళాకారుల అబ్బురపరిచే కళారూపాల ప్రదర్శన మధ్య పూర్తి ఆధ్యాత్మిక, ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆముక్తమాల్యద మండపంలో తెలుగు వల్లభుడు, సాహితీ సమరాంగణ సార్వభౌముడు శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహప్రతిష్టా మహోత్సవం నభూతో నభవిష్యతి అనే విధంగా జరిగిందని గుర్తు చేసుకున్నారు. అప్పటి జెడ్పీ చైర్మన్ దివంగత నేత కుక్కల నాగేశ్వర రావుతో కలిసి రాయల వారి విగ్రహప్రతిష్టా మహోత్సవంలో భాగస్వామి కావడం, ఘనకీర్తి కలిగిన ఈప్రాంతంలో జన్మించడం అదృష్టంగా భావిస్తున్నా నని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు.భారత భాగవత పురాణ ఇతిహాసాల్లో యాద వుల ప్రాముఖ్యతను ప్రతి యాదవుడూ తెలుసుకోవాల న్నారు. యాదవువలు పరిపాలించిన సామ్రాజ్యాలు , కవులు ,చారిత్రక నేపథ్యంపై స్ఫూర్తిదాయ కమైన అవగాహన పెంపొందించుకోవాలని సూచిం చారు. యాదవవం శతిలకం శ్రీకృష్ణ దేవరాయల వారి జయంతి ఉత్సవాలను యాదవులు జరుపుకోలేని పరిస్థితికి అవగాహనా రాహిత్యం, ఐక్యతా లోపమే కారణమని శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.చారిత్రక పరిజ్ఞానంపై పట్టు లేకపోవడం, ఐక్యత లోపించిన కారణంగా రాయల వారికి ఇతర వర్ణాలవారు తమ వాడిగా ప్రకటించుకుంటున్నారని ఇది యాదవ కులాన్ని కబ్జా చేయడమే నని ఆందోళన వ్యక్తం చేశారు. ఐక్యత తోనే మన మూలాలను కాపాడుకో గలమని, చారిత్రక నేపథ్యమున్న యాదవ కుల ఘనకీర్తిని భవిష్యత్తు తరాలకు అందించి మన ఉనికిని కాపాడుకునేందుకు ప్రతి యాదవుడూ ఐక్యతతో ముందుకు సాగాలని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వీర్ల వెంకట సత్యనారాయణ నాని యాదవ్ ఉన్నారు.

# ఐ.టి.ఐ.ఎస్ అండ్ డి.ఎల్.టి.సి.ఎస్ స్టాఫ్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంపీ



విజయవాడ మేజర్ న్యూస్ : ఎపి గవర్నమెంట్ ఐ.టి.ఐ.ఎస్ అండ్ డి.ఎల్.టి.సి.ఎస్ స్టాఫ్ అసోసియేషన్ క్యాలెండర్ ను శుక్రవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ ఆవిష్కరించారు. ఎన్టీఆర్ జిల్లాల్లో ఐ.టి.ఐ కాలేజీలు మరిన్ని ఏర్పాటు చేయాలని స్టేట్ ప్రెసిడెంట్ పుట్టుగుంట రమేష్ బాబు ఆధ్వర్యంలో అసోసియేషన్ నాయకులు ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. ఎంపి కేశినేని శివనాథ్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎమ్.రామారావు, జాయింట్ సెక్రటరీ సతీష్, హరికృష్ణ, సిటీ ప్రెసిడెంట్ మాగంటి రమేష్ బాబు, ఎన్.జి.వో సెక్రటరీ నాగార్జున, కాంట్రాక్ట్ స్టాఫ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కిషోర్ బాబులతో పాటు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

### పర్వతాహరోహకుడు రామావత్ చిన్నికృష్ణకు ఎంపీ కేశినేని చిన్ని అండ

గత ప్రభుత్వం తనకి ప్రకటించిన ఆర్థిక సాయం అందించకుండా నిర్లక్ష్యం వహించిందని, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆ ఆర్థిక సాయం ఇప్పించి ప్రోత్సహించాలని పర్వతాహరోహకుడు రామావత్ చిన్నికృష్ణ విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను కోరారు. గురునానక్ కాలనీలో విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం రామావత్ చిన్నికృష్ణ ఎంపి కేశినేని శివనాథ్ ను కలిసి గత ప్రభుత్వంలో తనకి జరిగిన అన్యాయం వివరించారు. అనంతపురం జిల్లా పామిడి మండలం పాళ్యం తండాకు చెందిన రామావత్ చిన్ని కృష్ణ నాయక్ ఇప్పటి వరకు హిమాలయ పర్వత ప్రాంతంలో రేనాక్ పర్వతాన్ని, జుమ్ముకాశ్మీర్ లో బైసరన్ పర్వతాన్ని, 2018లో దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని, రష్యా లోని ఎల్బరస్ పర్వతాన్ని అధిరోహించినట్లు ఎంపి కేశినేని శివనాథ్ కి తెలిపారు. అలాగే హై రేంజ్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ , మల్టీ టాలెంటెడ్ స్పోర్ట్స్ పర్సన్ అవార్డ్ సాధించిన రామావత్ చిన్ని కృష్ణను ఎంపి కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా అభినందించారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు దృష్టి కి ఈ సమస్య ను తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తానని చెప్పటంతో పాటు అన్ని విధాలుగా అండగా నిలుస్తానని ఎంపి కేశినేని శివనాథ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం, టిడిపి నాయకులు అబీద్ హుస్సేన్ పాల్గొన్నారు.

# పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులతో డిప్యూటీ సీఎం భేటీ



అమరావతి మేజర్ న్యూస్ : 'పర్యావరణహితమైన వాహనాల వినియోగం పెరగాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రత్యేక దృష్టి పెట్టారు. ఇందులో భాగంగా ఎలక్ట్రిక్ వాహనాలు విరివిగా అందుబాటులోకి రావాలి' అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పీపుల్ టెక్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ ప్రతినిధులు పవన్‌కళ్యాణ్‌తో భేటీ అయ్యారు. ఈ సంస్థ ఓర్వకల్లు దగ్గర 12వందల ఎకరాల్లో ఎలక్ట్రిక్ వెహికిల్ పార్కు నెలకొల్పేం దుకు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో ఎం.ఓ.యూ. చేసుకొంది. ఇందుకు సంబంధించిన వివరాలను పీపుల్ టెక్ గ్రూప్ సి.ఈ.ఓ. టి.జి.విశ్వప్రసాద్ తెలిపారు. 'వాహన తయారీ, ఆర్. అండ్ డి. కేంద్రాలు, టెస్టింగ్ ట్రాక్స్, ప్లగ్ అండ్ ప్లే ఇండస్ట్రియల్ ప్రాంతాలాంటివి ఇందులో ఉంటాయి. దేశంలో ఇదే తొలి ప్రైవేట్ ఈ.వి. పార్కు. దీని ద్వారా రూ.13 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయనీ, 25 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయ'ని వివరించారు. పవన్ కళ్యాణ్ స్పందిస్తూ 'కర్నూలు జిల్లా ఓర్వకల్లు దగ్గర ఎలక్ట్రిక్ వెహికిల్ పార్క్ ఏర్పాటు కానుండటం ఆహ్వానించదగ్గ పరిణామం. రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి ఇదొక మైలు రాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుకి అనువైన విధానాలు తీసుకొచ్చింది' అన్నారు. కార్యక్రమంలో భాస్కర రెడ్డి, రవికిరణ్ ఆకెళ్ళ, బాబ్ డఫ్ఫీ, స్టీవ్ గెర్బర్, హెరాల్డ్ రక్రిజెల్ ఉన్నారు.

# విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన విచారణలు వేగవంతం చేయాలి

### ఏళ్ల తరబడి కేసులు పెండింగ్ లో ఉంచడం ఏమిటి?

### ఎన్ని కేసులు పెండింగ్ లో ఉన్నాయి... వాటి వివరాలేమిటో నివేదిక సిద్ధం చేయండి

### పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శులకు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలు



అమరావతి మేజర్ న్యూస్ : 'ఉద్యోగుల పనితీరు మీద సున్నితమైన విజిలెన్స్ ఉండాలి. వారు అప్రమత్తంగా, అత్యుత్తమంగా పని చేయడానికి ఇది ఉపయోగపడుతుంది. ఉద్యోగుల నిజాయతీ, పనితీరు, నిబద్ధతకు అది ఓ సూక్ష్మదర్శినిలా పని చేస్తుంది. అయితే ఉద్యోగులపై నమోదు అవుతున్న విజిలెన్స్ కేసులు, శాఖాపరమైన విచారణలు, దర్యాప్తులు, చర్యలు ఏళ్ల పాటు పెండింగ్ లో ఉండిపోవడం ఉద్యోగుల పని తీరుపై ప్రభావం చూపిస్తుంది' అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. క్రమశిక్షణ చర్యలు, శాఖాపరమైన విచారణలకు సంబంధించినవి ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న అంశంపై ఉప ముఖ్యమంత్రివర్యులు దృష్టి సారించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఆర్.డబ్ల్యు.ఎస్., అటవీ, పర్యావరణ శాఖల్లో ఉన్న విజిలెన్స్, ఏసీబీ, శాఖాపరమైన కేసుల వివరాలు, అవి ఎంత కాలంగా పెండింగ్ లో ఉన్నాయి, అందుకుగల కారణాలపై సమగ్ర నివేదిక ఇవ్వాలని సంబంధిత శాఖల ముఖ్య కార్యదర్శులను ఆదేశించారు. కొన్ని కేసులు 20 ఏళ్ల నుంచి పెండింగ్ లో ఉన్న విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. ఈ విధంగా కేసులు అపరిష్కృతంగా ఉండటం మూలంగా అధికారులు, సిబ్బంది, ఉద్యోగ విరమణ తర్వాత కూడా రిటైర్మెంట్ బెనిఫిట్స్ పొందలేదు. సిబ్బంది తమ ఉద్యోగ కాల పరిమితిలో పదోన్నతుల్లోనూ వెనుకబడిన వారున్నారని గ్రహించారు. ఈ క్రమంలో విజిలెన్స్ పెండింగ్ కేసులపై నివేదికను మూడు వారాల్లో ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించారు. అభియోగాలు వచ్చిన వారిపై విచారణ ప్రారంభించినపుడు దానికి తగిన పత్రాలు అందుబాటులో ఉండటం లేదనీ, ఇది విచారణ జాప్యానికి కారణం అవుతోందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పందిస్తూ తన శాఖల పరిధిలో విజిలెన్స్ రిపోర్టుల ఆధారంగా తీసుకునే చర్యల్లో వేగం పెంచేందుకు ప్రత్యేక మార్గదర్శకాలను సూచించారు. ఏదైనా విషయంలో అధికారులు, సిబ్బందిపై ఆరోపణలు వస్తే ప్రాథమిక విచారణ పకడ్బందీగా జరపాలన్నారు. ప్రాథమిక విచారణలోనూ బలమైన సాక్ష్యాలు సేకరించాలని, విచారణాధికారికి, ఆరోపణలు వచ్చిన ఉద్యోగికి మధ్య సన్నిహిత సంబంధాలు లేకుండా తొలి దశలోనే నిరోధించాలని స్పష్టం చేశారు. శాఖల్లోని అన్ని విజిలెన్స్, నాన్ విజిలెన్స్ కేసులను సరైన, సక్రమమైన రీతిలో తిరిగి విచారించి వేగంగా వాటిని పరిష్కరించేందుకు శాఖాధిపతులు దృష్టి సారించాలన్నారు.



## ఘనంగా శ్రీకృష్ణదేవరాయ జయంతోత్సవం

విజయవాడ మేజర్ న్యూస్: విజయవాడ సింగ్ నగర్ కృష్ణా హోటల్ సెంటర్ లో శ్రీ మాధవ కృష్ణ యాదవ రాజుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మరకా శ్రీనివాసరావు యాదవ్ అధ్యక్షతన శ్రీ కృష్ణ దేవరాయలు వారి 554 వ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముఖ్య అతిథులుగా అఖిల భారతీయ యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు లాకా వెంగళరావు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిబోయిన శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యాదవ నాయకులు ధనబోయిన వీర వర ప్రసాద్ యాదవ్, దొక్కు సుబ్రహ్మణ్యేశ్వర రావు యాదవ్, నగుళ్ళ నాంచారయ్య యాదవ్, పటాపంచల నరసింహారావు యాదవ్, నమ్మి భాను ప్రకాష్,దానబోయిన పద్మావతి, అంగడాల ఏడుకొండలు, కోలుసు దాసు, పిన్నింటి సతీష్,మెరుగుమాల వెంకట్రామయ్య, అల్లు హరిబాబు తదితరులు పాల్గొన్నారు. భారతదేశ చరిత్రలో చెరగని ముద్ర కలిగిన శ్రీకృష్ణదేవరాయలు తెలుగు భాషకు నిలువెత్తు నిదర్శనమే కాక అనేక సంక్షేమ కార్యక్రమాలతో అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజలను ఆకట్టుకున్నారని వక్తలు పేర్కొన్నారు. అటువంటి మహనీయుడు చంద్ర వంశానికి యాదవ జాతికి సంబంధించిన వ్యక్తి కావటం తమ అదృష్టంగా వారు తెలిపారు.

## ఘనంగా సంక్రాంతి ఆటల పోటీలు



ఏ.కొండూరు, మేజర్ న్యూస్: మండలంలోని రామచంద్రపురం గ్రామంలోని గణేష్ మినీ ఫంక్షన్ హాల్ లో గద్ది సత్యనారాయణ రెడ్డి జ్ఞాపకార్థం మండల టిడిపి అధ్యక్షులు గద్ది కృష్ణారెడ్డి సతీమణిరోజారాణి వారి ఆధ్వర్యంలో షటిల్, వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించారు. వాలీబాల్ ఆటల పోటీల్లో ప్రథమ స్థానం కైవసం చేసుకున్న రుద్రవరం టీం కు మొదటి బహుమతి రూ 5000 గద్ది కృష్ణారెడ్డి, ఎస్సై చల్లా కృష్ణ చేతుల మీదగా అందించారు. వాలీబాల్ లో ద్వితీయ స్థానం గెలిచిన రామచంద్రపురం టీంకు ఎస్కే షరీఫ్ రూ 2500 అందించారు. షటిల్ పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన ఏ కొండూరు టీంకు గద్ది కృష్ణారెడ్డి రూ 5000, ద్వితీయ స్థానం సాధించిన రామ చంద్రపురం టీంకు ద్వితీయ బహుమతి 2500 కే శ్రీహర్ష అందించారు.

## రాష్ట్ర ప్రజలకు ఇకపై అన్నీ మంచి రోజులే..




అమరావతి మేజర్ న్యూస్: విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈమేరకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ, కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, కుమారస్వామికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. "ఇది ఏపీ ప్రజలు గర్వించదగ్గ విషయం. విశాఖ ఉక్కు అంటే కేవలం పరిశ్రమ మాత్రమే కాదు. విశాఖ ఉక్కుకు ఆంధ్రుల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉంది. రాష్ట్ర ప్రజలకు ఇకపై అన్నీ మంచి రోజులే. విశాఖ ఉక్కు.. ఆంధ్రుల హక్కు" అని చంద్రబాబు అన్నారు.

### లక్షలాది జీవితాలను మార్చే మంచి నిర్ణయం: లోకేశ్

విశాఖ ఉక్కుకు కేంద్ర ప్రభుత్వం ప్యాకేజీ ప్రకటించడంపై మంత్రి నారా లోకేశ్ హర్షం వ్యక్తం చేశారు. ఆయన స్పందిస్తూ.. "ఉక్కు రెక్కల ఆయుధాలతో ఏపీ కొత్త శిఖరాలకు ఎదుగుతుంది. ఇది లక్షలాది జీవితాలను మార్చే మంచి నిర్ణయం. కూటమి ప్రభుత్వంలో సత్ఫలితాలు కనిపిస్తున్నాయి. విశాఖ ఉక్కుకు పూర్వవైభవం వస్తుంది. విశాఖ ఉక్కును కాపాడుతామని చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆయన కృషిని దగ్గర నుంచి చూశా. లక్షల మందికి ఉపాధి కల్పించే ప్లాంట్‌ను కాపాడినందుకు ప్రధాని మోదీ, నిర్మలా సీతారామన్, కుమారస్వామికి నా కృతజ్ఞతలు" అని తెలిపారు.

# క్రైస్తవులపై భారీ కుట్ర పన్నుతున్న కూటమి ప్రభుత్వం



## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం

**విజయవాడ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చి ఆ రోజు నుండి ఇప్పటివరకు హామీలు హామీలుగానే ఉండిపోయాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్రిస్టియన్ సెల్ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాన్ బెన్నీ లింగం అన్నారు. శుక్రవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు బీజేపీ చేతిలో కీలుబొమ్మలా ఉన్నాడని, రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఎవరో తెలియని అయోమయ పరిస్థితిలో రాష్ట్రం ప్రజలు ఉన్నా రన్నారు. రాష్ట్రంలో చర్చిలపై, పాస్టర్లపై దాడులు జరుగుతున్న ఈ కూటమి ప్రభుత్వం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తుందన్నారు. క్రైస్తవ మతాన్ని అనగ తొక్కటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని, నేను సనాతని అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇతర మతాల్ని విమర్శించే రీతిగా వ్యవహరిస్తు న్నాడని, దానికి వత్తాసు సీఎం చంద్రబాబు నాయుడు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో అన్ని మతాలవారు కలిసిమెలిసి హాయిగా ఉంటుంటే వీరు మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారన్నారు. ఇటీవల చిత్తూరు జిల్లా రేణిగుంట ఎస్టీ కులానికి చెందిన గిద్యోన్నబుదుతున్న ఒక పాస్టర్ పై దాడి చేసి అక్కడ ఉన్న చర్చిని కూల్చి వేయడం జరిగిందని, పుంగనూరులో సువార్త ప్రకటిస్తున్న కొంతమంది పాస్టర్లపై దాడి జరిగిందని, ప్రొఫెసర్ చంగయ్య వారిపై దాడి చేసిన ఇబ్బందులు పెట్టారన్నారు. ప్రభుత్వం చూస్తూ ఏమాత్రం పట్టించుకోకవడం లేదని, మేము అధికారంలో ఉన్నప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న సమయంలో పేద దైవ సేవకులు కొరకు గౌరవ వేతనం అనేది ఏర్పాటు చేశారని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేయలేదని, ఆ గౌరవ వేతనం ఇవ్వడానికి ఈ రోజున కూటమి ప్రభుత్వం సత్త నడకల వ్యవహరిస్తుందని, చంద్రబాబు నాయుడు డిసెంబర్లో జరిగిన ఐటీ ప్రోగ్రాంలో ముఖ్య అతిథిగా విచ్చేసి దైవ సేవకులకు నాలుగు మాయమాటలు చెప్పి వెళ్లి పోయాడన్నారు. గౌరవ వేతన ఫైల్ పైనా సంతకం పెట్టాను ఇదిగో గౌరవ వేతనం ఇస్తున్నాను అన్నారని, మా పాస్టర్స్ అందరూ చంకలు కొట్టుకుంటూ జయహో అనుకున్నారని, ఇంతవరకు గౌరవ వేతనం పడలేదన్నారు. ఇక్కడ జరుగుతున్నది వేరు. 9 నెలల నుండి గౌరవ వేతనం లేదని, చాలామంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని, వారి కష్టాలను పట్టించుకునే ప్రభుత్వం లేదని, అంతేకాదు రాష్ట్రంలో అర్హులైన పేద దైవ సేవకులు ఉన్నారని, వారికి నూతనంగా గౌరవ వేతనం అప్లై చేసుకోవడానికి వెసులుబాటు కల్పించి వారిని ఆదుకోవాలన్నారు. చర్చీల నిర్మాణం కొరకు నిధులు విడుదల చేయాలని, జెరూసలేమ్ యాత్ర కొరకు ఇంకా నిధులు పెంచాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామని జాన్ బెన్నీ లింగం అన్నారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో జామ అనూష



**పెనుగంచిప్రోలు జనవరి 17 మేజర్ న్యూస్ :** జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి కోసం పెనుగంచిప్రోలు మండలం నవాబుపేట గ్రామానికి చెందిన జామ అనూష ఆశిస్తున్నారు అని ఆమె తెలిపారు. నియోజక వర్గం లో పెనుగంచిప్రోలు గ్రామంలో నవాబుపేట గ్రామానికి ఒక ప్రత్యేకమైన గుర్తింపు కలిగి ఉంది. అలాంటి గ్రామంలో ఆనందరావు టిడిపి పార్టీలో వారి తండ్రి వారసత్వాన్ని పుచ్చుకొని పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు. టిడిపి పార్టీ వ్యవస్థాపన నుండి నేటి వరకు నవాబుపేట గ్రామంలో రాజకీయంగా అనేక రకాల సమస్యలను ఎదుర్కొని పనిచేయడం నేతలకు తెలిసిందే. జగ్గయ్యపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఎస్సీ మహిళకు కేటాయించడంతో వ్యవసాయ అనుబంధ విద్యాభ్యాసం అనగా బిఎస్సి చేసి ఉన్నారని, ఈ పదవిని జామ అనూషకు అధిష్ఠానం అవకాశం కల్పించాలని ఆనందరావు ఆధ్వర్యంలో ఎస్సీ నాయకులతోపాటు ఇతర వర్గాల నాయకుల సహకారాన్ని కూడా పొందుతున్నారు. ఇప్పటికే ఈ పదవికి ఆశిస్తున్న వారిలో అనూష తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. తన తండ్రి జామ ఆనంద్ రావు తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన అనుభవం ఉంది అని ఆయన సూచనలతో మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పనిచేసి అభివృద్ధి కృషి చేస్తానని కనుక తెలుగుదేశం పార్టీ పెద్దలు చొరవ తీసుకొని నాకు అవకాశం కల్పించాలని ఆమె పత్రిక ముఖంగా కోరారు.

# సినిమా థియేటర్లను ఆర్డీఓ బాలకృష్ణ తనిఖీలు



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** పట్టణ పరిధిలోని పలు సినిమా థియేటర్లను శుక్రవారం ఆర్డీఓ బాలకృష్ణ, ఎమ్మార్వో సురేష్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ సినిమా హాలుకు సంబంధించిన అనుమతులు తదితర రికార్డులు పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా అధిక ధరకు టికెట్లు అమ్మితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం సినిమా థియేటర్లో సౌకర్యాలను పరిశీలించారు.

# చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలి

## విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి. చంద్రశేఖర్







**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** చెత్త సేకరణలో ఎటువంటి లోపం లేకుండా ఉండాలని, ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ కచ్చితంగా జరుగుతుండాలని, విజయవాడ నగర పాలక సంస్థ ఇంచార్జి కమిషనర్ డాక్టర్ డి.చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా 21వ డివిజన్, కృష్ణలంక ప్రాంతం మొత్తం పర్యటించి క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కమిషనర్ మాట్లాడుతూ ప్రతిరోజు నిత్యం వ్యర్థ సేకరణ జరుగుతుండాలని, ఆ వార్డ్ లోని తరచూ గా వ్యర్థాలు వేసే ప్రదేశాలను గుర్తించి, వ్యర్థాలను ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తుండాలని అధికారులను ఆదేశించారు. తదుపరి అదే డివిజన్లో ఏ పి ఎస్ ఆర్ ఎమ్ స్కూల్ వద్ద గల అన్న క్యాంటీన్ పరిశీలించారు. ఆహార నాణ్యత లో ఎటువంటి లోపం లేకుండా చూసుకోవాలని, పరిశుభ్రతలో ఎటువంటి లోటు లేకుండా చూసుకోవాలని అన్నారు.

# జలధీశుని దర్శించిన ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ ఏజీ దమ్మాలపాటి



**ఘంటసాల, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి ఘంటసాలలోని శ్రీ బాలపార్వతి సమేత శ్రీ జలధీశ్వర స్వామి వారిని గురువారం దర్శించారు. ఆలయ అర్చకులు మొవ్వ ఉమామహేశ్వర రావు విశేష పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించారు. దేవాలయ చిత్రపటం, చరిత్ర పుస్తకాలను అందించారు.

# ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర - స్వచ్ఛ దివస్

## జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** జిల్లాలో ప్రతి మూడవ శనివారం స్వచ్ఛ్ ఆంధ్ర – స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని చేపట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ శుక్రవారం మండల అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి జిల్లాలో ప్రతినెల మూడవ శనివారం స్వచ్ఛంద్ర కార్యక్రమం నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం నిర్వహణ పై ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించారు. రేపు మొదటి సానిటేషన్ దే నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రమైన వాతావరణం ద్వారా ప్రజారోగ్య పరిరక్షణ, వాతావరణ కాలుష్య ప్రభావాన్ని తగ్గించడం ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించడం, పిల్లలు భవిష్యత్ తరాలకు పర్యావరణ పరిశుభ్రత పై అవగాహన కల్పించడం అనే లక్ష్యాలతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. జిల్లాలో గ్రామస్థాయిలో ప్రభుత్వ సంస్థల్లో జంగిల్ క్లియరెన్స్, మండల, నియోజకవర్గ స్థాయిలో మానవహారాలు చేపట్టాలని, ఈ కార్యక్రమాలకు శాసనసభ్యులు, స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను ఆహ్వానించాలని, మొక్కలు నాటించాలని సూచించారు. ప్రతి గ్రామంలో పాఠశాలలు అంగన్వాడీలు వంటి ప్రభుత్వ కార్యాలయాలు సంస్థలలో ఎక్కువగా జంగిల్ క్లియరెన్స్ చేయదగ్గ వాటిని గుర్తించి, ఉపాధి హామీ కింద జంగిల్ క్లియరెన్స్ చేయాలని, లోకల్ నర్సరీల నుంచి మొక్కలు తీసుకుని మొక్కలు నాటడం జరగాలని అన్నారు. ఉదయం జంగల్ క్లియరెన్స్ కార్యక్రమం, మధ్యాహ్నం నుండి మొక్కలు నాటడం కార్యక్రమాన్ని చేపట్టారన్నారు.జంగిల్ క్లియరెన్స్ చేయకముందు, చేసిన తరువాత ఫోటోలు తీసుకుని సాయంత్రానికి సంబంధిత వెబ్సైట్లో అప్లోడ్ చేయాలన్నారు.జిల్లా కేంద్రం మచిలీపట్నం నగరంలో కొన్ని సెంటర్లో మానవహారం నిర్వహించాలని, మొక్కలు నాటించాలని సూచించారు. జిల్లా పరిషత్ సీఈవో కె. కన్నమనాయుడు, డ్వామా పిడి శివప్రసాద్ యాదవ్ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

18 వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు ఎస్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999